Yesterday Asked Questions:

7)జాతీయ స్థాయి పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో అగ్రి బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు-2018 అందుకున్న ప్రముఖ డెయిరీ సంస్థ?

C)కరీంనగర్ డెయిరీ సంస్థ

8)జన్ ధన్ ఖాతా ఓవర్ డ్రాఫ్ట్ పరిమితిని కేంద్రం ఎంత మొత్తానికి పెంచింది?

B)రూ. 5000 నుండి రూ .10,000 వరకు

Today's Current Affairs:

శ్రీలంకకు 160 భారత్ రైల్వే బోగీలు :

శ్రీలంకకు 160 రైల్వే కోచ్లను సరఫరా చేయటానికి భారత్ అంగీకరించింది. కొలంబోలో 7th సెప్టెంబర్ న భారతదేశం, శ్రీలంక ప్రభుత్వానికి చెందిన RITES లిమిటెడ్ మధ్య ఒప్పందం.

3 లాటిన్ అమెరికన్ దేశాల నుంచి USA రాయబారులని వెనక్కి రప్పిస్తున్న అమెరికా

తైవాన్ సంబంధాలను తెంచుకొని , చైనాతో జత కట్టిన 3 లాటిన్ అమెరికన్ దేశాల (Dominican Republic, El Salvador and Panama.) నుంచి USA రాయబారులని వెనక్కి రప్పిస్తుంది అమెరికా.

'ఆయుష్మాన్ భారత్' భేష్:

దేశ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన 'ఆయుష్మాన్ భారత్' పథకం అద్భుతమని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రాస్ గెబ్రియోసిస్ కితాబునిచ్చారు. ఇలాంటి పథకాల ద్వారా అట్టడుగు వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ట్వీట్ చేశారు. ఇలాంటి పథకాన్ని ప్రవేశపెట్టిన మోదీని ప్రశంసించారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వర్గాలు (బీపీఎల్) ఈ పథకం ద్వారా ఐదు లక్షల వరకూ వైద్య బీమాను పొందవచ్చు. బీమా సొమ్మును కేంద్రమే భరిస్తుంది. దేశవ్యాప్తంగా సుమారు 50 కోట్ల మందికి లబ్ధి

చేకూరుతుందని అంచనా. కాగా, ప్రపంచంలోనే అతి పెద్ద ఆరోగ్య బీమాల జాబితాలో చేరిన ‘ఆయుష్మాన్’ను అత్యుత్తమ పథకంగా గెబ్రియోసిస్ ప్రశంసించారు.

### 12 రాష్ట్రప్రభుత్వాలకు సుప్రీంకోర్టు జరిమానా :

పట్టణాలు, నగరాల్లో సొంత ఇళ్లు లేని పేదలను వారి మానాన వారిని నిరాశ్రయులుగా వదిలేయకుండా కనీస గృహ సదుపాయాన్ని కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలను ఆదేశించింది. నగర ప్రాంతాల్లో గూడు లేని వారికి ఆశ్రయం కల్పించే విషయమై కమిటీలు ఏర్పాటు చేయాలన్న తమ ఆదేశాలను పాటించనందుకు 12 రాష్ట్రప్రభుత్వాలకు రూ.1.5 లక్షల వరకు జరిమానాను విధించింది. కేంద్రపట్టణాభివృద్ధి శాఖ ఈ విషయమై ఇచ్చిన నివేదిక అధ్వాన్నంగా ఉందని కోర్టు పేర్కొంది. తాము ఈ ఏడాది మార్చి 22వ తేదీన నగరాల్లో తలదాచుకునేందుకు కనీసం ఇల్లు కూడా లేనివారికి ఇల్లు కట్టించి ఇవ్వాలని ఇచ్చిన ఆదేశాలను పట్టించుకోకపోవడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. జస్టిస్ మదన్ బి లోకూర్, జస్టిస్ దీపక్ గుప్తాతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది.

### భారత్ కేవీర్ విరాళాలకు ఐటీ మినహాయింపు: రాజ్‌నాథ్

‘భారత్ కే వీర్’ పథకానికి ఇచ్చే విరాళాలకు ఆదాయపన్ను మినహాయింపుఉంటుందని కేంద్రం ప్రకటించింది. తీవ్రవాదులతో జరిగే పోరులో మరణించే సైనికుల కుటుంబాలను ఆదుకోవాలన్న ఉద్దేశంతో భారత్ కే వీర్‌ను ఏర్పాటు చేశారు. దీన్ని బాలీవుడ్ నటుడు అక్షయ్‌కుమార్, బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్ తదితరులు ప్రారంభించారు. ‘్భరత్ కే వీర్’ ట్రస్ట్‌కు కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపింది. 80(జీ) కింద దానికి ఇచ్చే విరాళాలకు ఆదాయపన్ను మినహాయింపుఉంటుందని కేంద్ర హోమ్‌మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గురువారం వెల్లడించారు

### అర్జెంటీనాలో G-20:

కార్మిక మరియు ఉపాధి కేంద్ర మంత్రి (ఇండిపెండెంట్ ఛార్జ్) శ్రీ శశాంత్ కుమార్ గంగ్వార్, అర్జెంటీనాలోని మెన్డోజా లో G-20 లేబర్ అండ్ ఎంప్లాయ్మెంట్ మంత్రుల సమావేశానికి నేతృత్వం వహించారు, ఈ సమావేశాలు 6-7 సెప్టెంబర్ తేదీలలో జరిగాయి.

G20 : 19 countries + the European Union. The 19 countries are Argentina, Australia, Brazil, Canada, China, Germany, France, India, Indonesia, Italy, Japan, Mexico, Russia, Saudi Arabia, South Africa, South Korea, Turkey, the United Kingdom and the United States.

2017 G20 Hamburg summit

2019 G20 Osaka summit

## SLINEX-2018:

శ్రీలంక నావికాదళం - ఇండియన్ నావీ జాయింట్ వ్యాయామం SLINEX-2018 సెప్టెంబర్ 7 నుండి 13 వరకు Trincomalee లో జరుగుతుంది. ఇంతకుముందు రెండు సంవత్సరాలలో ఒకసారి నిర్వహించిన కార్యక్రమం ఈ సంవత్సరం నుండి వార్షిక కార్యక్రమంగా మార్చబడింది. గత ఏడాది సెప్టెంబర్లో విశాఖపట్నంలో SLINEX 2017 జరిగింది.

## Geriatric Orthopaedic Society of India కాన్ఫరెన్స్:

కేంద్ర హోంమంత్రి శ్రీ రాజ్నాథ్ సింగ్ 6 వ ఇంటర్నేషనల్ Geriatric Orthopaedic Society of India కాన్ఫరెన్సును AIIMS న్యూ ఢిల్లీ లో ప్రారంభించారు,Theme - " "Increased Longevity with Reduced Fragility and Enhanced Mobility"

## ఐడీబీఐలో వాటా 15%కి మించకూడదు:

ముంబయి, సెప్టెంబర్ 7: రుణభారంతో కుంగిపోతున్న ఐడీబీఐ బ్యాంకులో పెట్టుబడులను 15 శాతానికి మించకుండా చూడాలని జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ)ని

ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డీఏఐ) ఆదేశించింది

**ఐశ్వర్యకు మరో పురస్కారం:**



బాలీవుడ్ నటి, మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్య రాయ్ బచ్చన్‌ను మరో అంతర్జాతీయ అవార్డు వరించింది. టీవీ, సినిమా రంగాల్లో అసాధారణ ప్రతిభ చూపిన మహిళలకు ''మెర్ల్ స్ట్రీప్'' గౌరవార్థం ఇచ్చే తొలి అవార్డుకు ఐశ్వర్యను ఎంపిక చేశారు. ఈ అవార్డును శనివారం వాషింగ్టన్‌లో ప్రదానం చేస్తున్నట్లు 3విఫ్ట్- ఇండియా2 (ఉమెన్ ఇన్ ఫిల్మ్ అండ్ టెలివిజన్) సంస్థ ప్రకటించింది. మూడు ఆస్కార్ అవార్డులను గెలుచుకొని ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన 69 ఏళ్ల అమెరికా నటి మెర్ల్ స్ట్రీప్ గౌరవార్థం ఈ పురస్కారాన్ని ఏర్పాటు చేశారు. వినోద రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ మేటినటిగా రాణిస్తున్న ఐశ్వర్య కీర్తికిరీటంలో తాజాగా 3విఫ్ట్2 అవార్డు చేరింది. 3కేన్స్2 వంటి అంతర్జాతీయ సినీ ఉత్సవాలకు ఏటా భారత ప్రతినిధిగా హాజరవుతున్న ఐశ్వర్యకు దేశదేశాల్లో అభిమానుల సంఖ్య అసంఖ్యాకం.

పురుషాధిక్యతకు, లింగవివక్షకు నిలయమైన సినిమా రంగంలో మహిళల ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పేందుకు మెర్ల్ స్ట్రీప్ పేరిట అవార్డును అందజేస్తున్నట్లు 3విఫ్ట్ ఇండియా2 వ్యవస్థాపక అధ్యక్షురాలు పెట్రినా డి రోజిరియో తెలిపారు. 3విఫ్ట్ ఇంటర్నేషనల్2కు అనుబంధంగా పనిచేస్తున్న తమ సంస్థ సినిమా, వీడియో, టెలివిజన్ రంగాల్లో వృత్తిపరంగా మహిళలు ఎదిగేందుకు కృషి చేస్తున్నట్లు, ఇందులో భాగంగానే పురస్కారాలను ఏర్పాటు చేశామని ఆమె చెప్పారు.

**బెంగళూరు ఎయిర్‌పోర్టులో ఫేస్ రికగ్నిషన్':** త్వరలోనే బెంగళూరు విమానాశ్రయాల్లో మీ ముఖమే బోర్డింగ్ పాస్‌గా మారనుంది. దేశ చరిత్రలో తొలిసారిగా 2019

vyoma.net

ప్రథమార్ధంలో బెంగళూరు ఎయిర్‌పోర్ట్‌లో ఈ ‘ ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ’ని ప్రారంభించనున్నారు

## ‘గ్లోబల్ మొబిలిటీ సమిట్ ‘మూవ్:

అగ్రగామి ఆటోమొబైల్ సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్, విద్యుత్తు ఆటోలు ప్రవేశపెట్టటానికి సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే తుదిరూపం ఇచ్చిన ‘ట్రెయో’ శ్రేణి విద్యుత్తు ఆటోలను దిల్లీలో నీతిఆయోగ్ నిర్వహిస్తున్న ‘గ్లోబల్ మొబిలిటీ సమ్మిట్’ లో ప్రదర్శించింది. ట్రెయో, ట్రెయో యారి పేర్లతో త్వరలో మార్కెట్లోకి అందుబాటులోకి రానున్న ఈ ఎలక్ట్రిక్ ఆటోలు లీథియం ఐయాన్ బ్యాటరీతో నడుస్తాయి.

కారు బ్యాటరీలను కేవలం 8 నిమిషాల్లోనే ఛార్జింగ్ చేసి 200 కి.మీ. వరకు నడిపించగల వేగవంతమైన ఛార్జింగ్ వ్యవస్థను ఏబీబీ ఆవిష్కరించింది. భారత్‌లోనే తొలిసారిగా ‘టెర్రా హెచ్‌పీ’ వేగవంతమైన ఛార్జింగ్ వ్యవస్థను శుక్రవారమిక్కడ జరిగిన మూవ్ గ్లోబల్ మొబిలిటీ సమిట్‌లో ఏబీబీ ప్రదర్శించింది. ‘జాతీయ రహదారులపై ఉండే విశ్రాంతి కేంద్రాలు లేదా పెట్రోలు స్టేషన్ల వద్ద దీనిని ఏర్పాటు చేసుకోవచ్చు. తక్కువ సమయంలో ఎక్కువ ఛార్జింగ్ చేసుకోవచ్చ’ని ఏబీబీ ఒక ప్రకటనలో పేర్కొంది.

మహీంద్రా అండ్ మహీంద్రా ఎండీ పవన్ గోయంకా

హిందుజా గ్రూప్ సంస్థ అశోక్ లేలాండ్ చెన్నైఎన్నూర్ ప్లాంట్‌లో కొత్త విద్యుత్ వాహనాల సదుపాయాన్ని ప్రారంభించింది. కంపెనీ 70వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని భవిష్యత్‌కు పునాది రాయి వేశామని సంస్థ ఎండీ వినోద్ కె దాసరి పేర్కొన్నారు. ‘ఇ మొబిలిటీ విప్లవంలో భాగమవడానికి ఈ విద్యుత్ వాహనాల కేంద్రం మాకు దన్నుగా నిలబడుతుంద’ని ఆయన అన్నారు. ‘విద్యుత్ వాహనాల్లో కొత్త ఉత్పత్తి ప్లాట్‌ఫామ్‌లైన ఇఎల్‌సీవీ(తేలిక పాటి వాణిజ్య వాహనం), ఫ్లోర్ ఎత్తు తక్కువగా ఉండే సిటీ బస్సులు, వివిధ విద్యుత్ వాహనాలతో ఉత్పత్తి మొదలుపెడతామ’ని వివరించారు.

జపాన్ వాహన దిగ్గజం సుజుకి మోటార్ కార్పొరేషన్, భారత్‌లో తన విద్యుత్ వాహనాల(ఈవీలు)కు రోడ్డు పరీక్షలు వచ్చే నెలలో ప్రారంభించనుంది. టయోటా మోటార్ కార్పొరేషన్‌తో కలిసి 2020 కల్లా ఈవీలను ఇక్కడ విడుదల చేయాలన్నది

కంపెనీ లక్ష్యంగా ఉంది. అదే సమయంలో గుజరాత్ ప్లాంటులో ఈవీల కోసం లిథియం అయాన్ బ్యాటరీల ఉత్పత్తిని సైతం మొదలుపెట్టనుంది

భారత్ ఖాతాలో మరో రెండు స్వర్ణాలు:



హృదయ్

ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో భారత జూనియర్ షూటర్లు అదరగొడుతున్నారు. శుక్రవారం భారత్ ఖాతాలో మరో రెండు స్వర్ణాలు చేర్చారు. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్‌లో హృదయ్ హజారికా పసిడి పతకం చేజిక్కించుకున్నాడు. అర్హత పోటీల్లో 627.3 స్కోరుతో ఫైనల్ చేరిన 17 ఏళ్ల హృదయ్.. ఫైనల్లో 250.1తో ఇరాన్ షూటర్ అమీర్ నెకౌమమ్‌తో సమమయ్యాడు. కానీ షూటాఫ్‌లో విజేతగా నిలిచాడు. హృదయ్ 10.3 స్కోర్ చేయగా.. అమీర్ 10.2తో సరిపెట్టుకున్నాడు. రష్యాకు చెందిన గ్రిగోరి షంకోవ్ కాంస్యం సాధించాడు. ఇక మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్‌లో ఎలవెనిల్, మానిని కౌశిక్, శ్రేయ అగర్వాల్‌లతో కూడిన భారత జూనియర్ జట్టు స్వర్ణం గెలుచుకుంది. భారత జట్టు మొత్తం 1880.7 పాయింట్లు సాధించింది. ఎలవెనిల్ 10మీ ఎయిర్ రైఫిల్ వ్యక్తిగత విభాగంలో కూడా రజతం గెలుచుకుంది. 249.8 స్కోరుతో ఎలవెనిల్ రెండో స్థానంలో నిలవగా.. చైనాకు చెందిన షి మెంగాయో స్వర్ణం (250.5) సొంతం చేసుకుంది

ఉమేష్ సిన్హా నివేదిక: తెలంగాణ రాష్ట్రం శాసనసభ రద్దును దృష్టిలో ఉంచుకుని, ఎన్నికల సన్నాహానికి సంబంధించి రాష్ట్రంలో పరిస్థితిని అంచనా వేయడానికి ECI అధికారుల బృందాన్ని పంపాలని కమిషన్ నిర్ణయించింది. డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ఉమేష్ సిన్హా మంగళవారం, సెప్టెంబర్ 11, తేదీల్లో హైదరాబాద్ను సందర్శించి కమిషన్కు తన నివేదికను అందజేస్తారు.

కాంగ్రెస్ నేత కపిల్ సిబల్ రాసిన 'షేడ్స్ ఆఫ్ ట్రూత్' పుస్తకావిష్కరణ

ఇస్రో చైర్మన్ కె శివన్ Bengaluru Space Expo ఆరవ ఎడిషన్ను ప్రారంభించారు

టాయిలెట్‌పైన కేబీసీ ప్రకటన:

Pasted outside public toilet, KBC 10's poster with 'Kab Tak Rokoge' tagline gets a hilarious twist



vyoma.net

Today's Questions:

౯. LGBTQ(lesbian,Gay, Bi-lingual, Transgender,Qweer) ల మధ్య స్వలింగ సంపర్కం నేరమని చెప్పే భారత శిక్షా స్మృతి (ఐపీసీ)లోని సెక్షన్ 377 చెల్లదంటూ సంచలన తీర్పు ఇచ్చిన
సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ధర్మాసనం ?

ఎ)జస్టిస్ దీపక్ మిశ్రా CJI, జస్టిస్ ఖన్విల్కర్
బి)జస్టిస్ నారిమన్,జస్టిస్ చంద్రచూడ్
సి) జస్టిస్ ఇందు మల్హోత్రా
డి)పై వారందరూ

(10) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) మేనేజింగ్ డైరెక్టర్(ఎండీ)గా ఎవరు నియమితులయ్యారు?
ఎ) అన్షులా కాంత్
బి) అమలా కాంత్
సి)అన్షులా భరద్వాజ్
డి)అరుంధతీ భరద్వాజ్